జాతీయ తెలుగు దినపత్రిక RNI - TGTEL/25/A0348

# సందేశ టైమ్స్

నిజం దాగదు – వార్త ఆగదు



సందేశం టైమ్స్ జాతీయ తెలుగు దిన పత్రిక

సందేశం టైమ్స్ జాతీయ తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుండి జిల్లాల నియోజకవర్గాల ఇన్చార్జిలు మరియు మండలాల వారిగా రిపోర్టర్లు కావలెను ఆసక్తి గలవారు సంప్రదించండి.

శెట్టి వెంకటేష్ గౌడ్ సీఈవో

సెల్ నెంబర్ : 9052045 435,9542522611.




గురువారం 05 ఫిబ్రవరి 2026 | వేల : రూ 2/- | పేజీలు : 4 | సంపుటి : 1 సంచిక : 249 | ప్రచురణ : తెలంగాణ & ఆంధ్రప్రదేశ్ | ఎడిటర్ : కాసే అమృత


## విద్యార్థులతో శుభ్రపరిచే పనులు: మానవ హక్కుల కమిషన్ సుమోటో విచారణ

సందేశం టైమ్స్ | హైదరాబాద్ | 05-02-2026: నమస్తే తెలంగాణ దినపత్రికలో 04.02.2026న ప్రచురితమైన "విద్యార్థులే.. స్వీపర్లు!" అనే వార్తా కథనాన్ని ఆధారంగా తీసుకొని తెలంగాణ మానవ హక్కుల కమిషన్ గౌరవ సభ్యులు (Judicial) శ్రీమతి సివడి ప్రవీణ సుమోటోగా విచారణ స్వీకరించారు. హైదరాబాద్‌లోని అనేక ప్రభుత్వ మరియు ఎయిడెడ్ పాఠశాలల్లో స్వీపర్లు అందుబాటులో లేకపోవడంతో 1వ తరగతి నుంచి 10వ తరగతి వరకు విద్యార్థులతో ఊడ్చడం, చెత్త మోసుకెళ్లడం, మెట్లు తుడవడం వంటి శుభ్రపరిచే పనులు చేయించడమే కాకుండా, నిరాకరించిన విద్యార్థులను బెదిరించడం, శారీరక శిక్షలు విధిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయని కమిషన్ గమనించింది. ఇవి బాలల హక్కులకు తీవ్రమైన భంగం కలిగించడమే కాకుండా విద్యా హక్కు చట్టం–2009 మరియు బాలల సంరక్షణ, రక్షణ చట్టం–2015 నిబంధనలకు విరుద్ధమని అభిప్రాయపడిన కమిషన్, తెలంగాణ ప్రభుత్వ పాఠశాల విద్యాశాఖ ప్రధాన కార్యదర్శి మరియు హైదరాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారిని 24.02.2026లోపు సవివర నివేదికలు సమర్పించాలని ఆదేశించింది.

## తెలంగాణ మున్సిపల్ ఎన్నికల బరిలో 12,944 మంది అభ్యర్థులు: తుది జాబితా విడుదల



2nd ORDINARY ELECTIONS TO MUNICIPALITIES & MUNICIPAL CORPORATIONS, 2026

| S.No | Name of the District | Name of the Municipality / Corporation | No. of Wards | Proforma I: Nominations filed – No. of Candidates | Proforma I: Nominations filed – Total Nominations | Proforma II: After scrutiny – No. of Candidates | Proforma II: After scrutiny – Valid Nominations | Proforma III: No of Withdrawls – No of Withdrawl | Proforma III: No of Withdrawls – Valid nominations | Proforma IV: Final contesting Candidates including unanimously elected – Final Contesting candidates | Proforma VI: Unanimously Elected candidates – Unanimously Elected candidates |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | Adilabad | Adilabad | 49 | 505 | 776 | 470 | 470 | 156 | 314 | 314 | 0 |
| 2 | BHADRADRI KOTHGUDEM | Aswaraopeta | 22 | 118 | 146 | 108 | 108 | 30 | 78 | 78 | 0 |
| 3 | BHADRADRI KOTHGUDEM | Yellandu | 24 | 183 | 319 | 179 | 179 | 71 | 108 | 108 | 0 |
| 4 | Hanumakonda | Parakal | 22 | 183 | 215 | 174 | 174 | 74 | 100 | 100 | 0 |
| 5 | Jagtial | Dharmapuri | 15 | 85 | 113 | 73 | 73 | 21 | 52 | 52 | 0 |
| 6 | Jagtial | Jagtiyal | 50 | 370 | 533 | 334 | 334 | 80 | 254 | 254 | 0 |
| 7 | Jagtial | Korutla | 33 | 194 | 337 | 190 | 190 | 40 | 150 | 150 | 0 |
| 8 | Jagtial | Metpalli | 26 | 195 | 291 | 195 | 195 | 45 | 150 | 150 | 0 |
| 9 | Jagtial | Raikal | 12 | 75 | 100 | 71 | 71 | 22 | 49 | 49 | 0 |
| 10 | Jangaon | Jangaon | 30 | 215 | 292 | 186 | 186 | 59 | 127 | 127 | 0 |
| 11 | Jangaon | Station Ghanpur | 18 | 129 | 181 | 114 | 114 | 32 | 82 | 82 | 0 |
| 12 | Jayashankar Bhupalpally | Bhupalapally | 30 | 173 | 230 | 166 | 166 | 59 | 107 | 107 | 0 |
| 13 | Jogulamba Gadwal | Alampur | 10 | 46 | 59 | 45 | 45 | 9 | 36 | 36 | 1 |
| 14 | Jogulamba Gadwal | Gadwal | 37 | 233 | 308 | 232 | 232 | 72 | 160 | 160 | 0 |
| 15 | Jogulamba Gadwal | Ieeja | 20 | 80 | 103 | 80 | 80 | 17 | 63 | 63 | 0 |
| 16 | Jogulamba Gadwal | Waddepalle | 10 | 53 | 57 | 51 | 51 | 11 | 40 | 40 | 0 |
| 17 | Kamareddy | Banswada | 19 | 188 | 250 | 157 | 157 | 72 | 85 | 85 | 0 |
| 18 | Kamareddy | Bichkunda | 12 | 113 | 140 | 107 | 107 | 44 | 63 | 63 | 0 |
| 19 | Kamareddy | Kamareddy | 49 | 363 | 527 | 340 | 340 | 86 | 254 | 254 | 0 |
| 20 | Kamareddy | Yellareddy | 12 | 77 | 88 | 71 | 71 | 26 | 45 | 45 | 0 |
| 21 | Karimnagar | Choppandandi | 14 | 74 | 117 | 74 | 74 | 10 | 64 | 64 | 0 |
| 22 | Karimnagar | Huzurabad | 30 | 212 | 304 | 176 | 176 | 33 | 143 | 143 | 0 |
| 23 | Karimnagar | Jammikunta | 30 | 216 | 341 | 210 | 210 | 51 | 159 | 159 | 0 |
| 24 | Khammam | Edulapuram | 32 | 207 | 241 | 203 | 203 | 94 | 109 | 109 | 1 |
| 25 | Khammam | Kalluru Municipality | 20 | 133 | 159 | 130 | 131 | 59 | 72 | 72 | 0 |
| 26 | Khammam | Madhira | 22 | 168 | 178 | 165 | 165 | 95 | 70 | 70 | 0 |
| 27 | Khammam | Sathupalli | 23 | 126 | 154 | 124 | 124 | 40 | 84 | 84 | 0 |
| 28 | Khammam | Wyra | 20 | 158 | 190 | 155 | 155 | 75 | 80 | 80 | 0 |
| 29 | Komaram Bheem Asifabad | Asifabad | 20 | 129 | 166 | 120 | 120 | 26 | 94 | 94 | 0 |
| 30 | Komaram Bheem Asifabad | Kaghaznagar | 30 | 188 | 230 | 170 | 170 | 40 | 130 | 130 | 0 |
| 31 | Mahabubabad | Dornakal | 15 | 102 | 146 | 102 | 102 | 38 | 64 | 64 | 0 |

హైదరాబాద్, సందేశం టైమ్స్ రిపోర్టర్: తెలంగాణ రాష్ట్రంలో జరగనున్న రెండో సాధారణ మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ ముగియడంతో ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థుల తుది జాబితా ఖరారైంది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మున్సిపాలిటీలు మరియు మున్సిపల్ కార్పొరేషన్లలో పోటీ చేసే అభ్యర్థుల వివరాలను ఎన్నికల సంఘం అధికారికంగా వెల్లడించింది.

ముఖ్య గణాంకాలు ఒక నజరులో: మొత్తం 116 మున్సిపాలిటీలు మరియు 7 మున్సిపల్ కార్పొరేషన్లకు సంబంధించి గణాంకాలు కింది విధంగా ఉన్నాయి: మొత్తం వార్డులు: 2,996 , దాఖలైన నామినేషన్లు: 29,744 (మొత్తం అభ్యర్థులు: 21,340)

పరిశీలన తర్వాత సక్రమమైనవి: 19,658

ఉపసంహరించుకున్న అభ్యర్థులు: 6,714

పోటీలో నిలిచిన తుది అభ్యర్థులు: 12,944

ఏకగ్రీవమైన అభ్యర్థులు: 14 మంది

మున్సిపల్ కార్పొరేషన్లలో పరిస్థితి: రాష్ట్రంలోని 7 ప్రధాన మున్సిపల్ కార్పొరేషన్లలో (కొత్తగూడెం, కరీంనగర్, మహబూబ్‌నగర్, మంచిర్యాల, నల్గొండ, నిజామాబాద్, రామగుండం) మొత్తం 414 వార్డులకు గానూ 2,225 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. ఇందులో మహబూబ్‌నగర్ మరియు రామగుండం కార్పొరేషన్లలో ఒక్కో స్థానం చొప్పున ఏకగ్రీవమయ్యాయి.

ఏకగ్రీవమైన స్థానాలు: రాష్ట్రవ్యాప్తంగా 14 మంది అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు అధికారులు ధ్రువీకరించారు. మున్సిపాలిటీలు: ఆలంపూర్ (1), ఎడ్యులాపురం (1), మెదక్ (1), హలియా (1), హుజూర్ నగర్ (1), కోదాడ (3), వికారాబాద్ (2), చౌటుప్పల్ (1), యాదగిరిగుట్ట (1)..కార్పొరేషన్లు: మహబూబ్‌నగర్ ఎం.సి (1), రామగుండం ఎం.సి (1).

అత్యధిక పోటీ ఇక్కడే.. సూర్యాపేట మున్సిపాలిటీలో అత్యధికంగా 264 మంది అభ్యర్థులు పోటీ పడుతుండగా, జగిత్యాలలో 254 మంది, కామారెడ్డిలో 254 మంది అభ్యర్థులు తుది బరిలో నిలిచారు. గరిష్టంగా కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో 398 మంది అభ్యర్థులు తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు.ఉపసంహరణల పర్వం ముగియడంతో ఇక ప్రధాన రాజకీయ పార్టీలన్నీ ప్రచార పర్వంపై దృష్టి సారించాయి. వార్డుల్లో ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు అభ్యర్థులు ఇంటింటి ప్రచారాన్ని ముమ్మరం చేశారు.

## సంగారెడ్డిలో ఘనంగా తెలంగాణ సామాజిక న్యాయ దినోత్సవం సమానత్వమే లక్ష్యం అడిషనల్ కలెక్టర్ మాధురి





సంగారెడ్డి, ఫిబ్రవరి 4 ( సందేశం టైమ్స్ సంగారెడ్డి జిల్లా ప్రతినిధి టీ సంగమేశ్వర్) వివక్ష, అసమానతలకు తావు లేకుండా సమానత్వంతో కూడిన సమాజాన్ని నిర్మించడమే తెలంగాణ సామాజిక న్యాయ దినోత్సవం ప్రధాన లక్ష్యమని అడిషనల్ కలెక్టర్ మాధురి తెలిపారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ సామాజిక న్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించగా, ఫిబ్రవరి 4న ఈ దినోత్సవాన్ని అధికారికంగా జరుపుకుంటున్నట్లు ఆమె పేర్కొన్నారు. సామాజిక న్యాయం ప్రభుత్వ బాధ్యతతో పాటు ప్రజల సమిష్టి భాగస్వామ్యంతోనే సాధ్యమవుతుందని చెప్పిన ఆమె, దళితులు, గిరిజనులు, వెనుకబడిన తరగతులు, మైనారిటీలు, మహిళలు, దివ్యాంగుల అభ్యున్నతికి అందరూ సమన్వయంతో పనిచేయాలని సూచించారు. రాజ్యాంగం కల్పించిన మౌలిక హక్కులు, సమానత్వం, సోదరభావం వంటి విలువలను ప్రతి పౌరుడు ఆచరణలో పెట్టినప్పుడే నిజమైన సామాజిక న్యాయం సాధ్యమవుతుందన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ సామాజిక న్యాయ దినోత్సవ ప్రతిజ్ఞను చేయించగా, కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి జగదీష్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ రామాచారి, మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి విశాలాక్ష్మి తదితర జిల్లా అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## మహనీయుల ఆశయాలే సామాజిక న్యాయానికి మార్గదర్శకాలు: జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్





సందేశం టైమ్స్, సూర్యాపేట, 05-02-2026: మహనీయులు ప్రతిపాదించిన ఆశయాలు, సిద్ధాంతాలే సామాజిక న్యాయం సాధించేందుకు మార్గదర్శకాలుగా నిలుస్తాయని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో తెలంగాణ సామాజిక న్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ, సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ రంగాల్లో సమానత్వం సాధించేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు కీలకమని తెలిపారు. కుల సర్వే నిర్వహణతో పాటు షెడ్యూల్డ్ కులాల ఉప వర్గీకరణ దిశగా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు సమాజంలోని వెనుకబడిన చివరి వ్యక్తికీ తగిన వనరులు, ప్రాతినిధ్యం, ఆత్మగౌరవం కల్పించేందుకు దోహదపడతాయని పేర్కొన్నారు. సామాజిక న్యాయం సాధించాలంటే మహనీయులు చూపిన మార్గాన్ని ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని సూచించారు. అనంతరం అధికారులు, సిబ్బందితో కలిసి సామూహిక ప్రతిజ్ఞ చేపట్టి, వివక్ష లేకుండా ప్రతి వ్యక్తిని గౌరవిస్తామని, సమానత్వం, న్యాయం, గౌరవం కోసం నిలబడతామని, రాజ్యాంగ సూత్రాలను పరిరక్షిస్తూ న్యాయమైన, సామరస్యపూర్వకమైన తెలంగాణ, భారతదేశ నిర్మాణానికి కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కె.సీతారామారావు, పీడీ డీఆర్డీఓ శిరీష, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి నరసింహ, ఎస్సీ సంక్షేమ అధికారి దయానంద రాణి, డీటిడీఓ శంకర్, కలెక్టరేట్ పరిపాలనాధికారి సుదర్శన్ రెడ్డి, ఇతర జిల్లా అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎంజీఎన్ఆర్ఈజీఎస్ చేపట్టు పనులు వేగవంతంగా పూర్తి చేయాలి: జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్





తెలంగాణ | సూర్యాపేట

సందేశం టైమ్స్, సూర్యాపేట, 05-02-2026: మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద చేపడుతున్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు. బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని వీసీ హాల్‌లో జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏపీడీలు, ఈసీలతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జల్ శక్తి–జన్ భాగిదారి కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేసేందుకు ప్రతి మండలంలో ఒక గ్రామ పంచాయతీని గుర్తించి, మార్గదర్శకాల ప్రకారం ప్రజల భాగస్వామ్యంతో నీటి సంరక్షణకు సంబంధించిన 20 రకాల పనులను చేపట్టాలన్నారు. బోర్‌వెల్ రీచార్జ్, డెఫంక్ట్ బోర్‌వెల్ పునరుద్ధరణ, ఇంజెక్షన్ వెల్, రూఫ్‌టాప్ వాటర్ హార్వెస్టింగ్, రీచార్జ్ షాఫ్ట్, రీచార్జ్ గుంత, సోక్ పిట్, తెరిచి ఉన్న బావుల రీచార్జ్, డగ్ వెల్ కాంటూర్ ట్రెంచ్, గల్లి ప్లగ్, నాలా బండ్, గేబియన్ నిర్మాణాలు, చెక్ డ్యామ్, సబ్ సర్ఫేస్ డైక్, గ్రామ చెరువు, పర్కొలేషన్ చెరువు, ట్యాంక్ చెరువు, బెంచ్ టెర్రేసింగ్ తదితర పనులు ప్రధానంగా వర్షపు నీటి సేకరణ, భూగర్భ జలాల రీచార్జ్, సంప్రదాయ నీటి వనరుల పునరుద్ధరణ, వాటర్‌షెడ్ అభివృద్ధిపై దృష్టి సారించాలని సూచించారు. అలాగే మహిళా శక్తి ఉపాధి భరోసా కింద ఆరు రకాల పనులను గుర్తించడంతో పాటు గ్రామ పంచాయతీ వనమహోత్సవం నర్సరీ 2025–26లో బ్యాగుల్లో మట్టి నింపి విత్తనాలు నాటే పనులను కూడా త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో ఇన్‌చార్జ్ డీఆర్‌డీఏ పీడీ శిరీష, తుంగతుర్తి ఎంపీడీవో శేష్ కుమార్, డీఆర్‌డీఏ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పోష్ యాక్ట్‌పై అవగాహన కార్యక్రమం







సందేశం టైమ్స్, నారాయణఖేడ్, 05-02-2026: మహిళా శిశు సంక్షేమ శాఖ, మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో నారాయణఖేడ్ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో పనిచేసే ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపుల నివారణ చట్టం–పోష్ యాక్ట్ (POSH Act)పై బుధవారం వర్క్‌షాప్, అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మహిళలకు సురక్షితమైన పని వాతావరణం కల్పించడం, చట్టాలపై అవగాహన పెంపొందించడం లక్ష్యంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మహిళా శిశు, వికలాంగులు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ జిల్లా సంక్షేమ అధికారి లలిత కుమారి మాట్లాడుతూ, పని ప్రదేశాల్లో మహిళల రక్షణకు పోష్ యాక్ట్ కీలకమని తెలిపారు. ప్రతి కార్యాలయంలో అంతర్గత ఫిర్యాదు కమిటీ ఏర్పాటు అవసరం, లోకల్ కమిటీ పాత్ర, ఫిర్యాదు విధానం, ఆన్‌లైన్‌లో ఫిర్యాదు చేసేందుకు ఉపయోగపడే సీ-బాక్స్ పోర్టల్‌పై వివరించారు. నారాయణఖేడ్ డివిజన్ డీఎస్పీ వెంకట్ రెడ్డి మహిళలపై లైంగిక వేధింపులకు సంబంధించిన చట్టాలు, దర్యాప్తు విధానం, శిక్షలపై అవగాహన కల్పిస్తూ పోలీస్ శాఖ ఎల్లప్పుడూ మహిళల భద్రతకు అందుబాటులో ఉంటుందని తెలిపారు. మండల లీగల్ సర్వీసెస్ అథారిటీ కౌన్సిల్ నరసింహారావు మహిళల రక్షణకు సంబంధించిన చట్టాలు, ఉచిత న్యాయ సేవలపై వివరించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపిఓ సుజాత, మహిళా సాధికారత కేంద్రం జిల్లా సమన్వయకర్త పల్లవి, నారాయణఖేడ్ ఎస్సై మొగులయ్య, సీ-టీమ్ ఎస్సై తులసీరామ్, నారాయణఖేడ్ కోర్టు బార్ కౌన్సిల్ ప్రెసిడెంట్ భోజీరెడ్డి, న్యాయవాదులు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, న్యాయ సేవా సంస్థ, మహిళా సాధికారత కేంద్రం సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఆందోల్-జోగిపేట్ మున్సిపాలిటీ 15వ వార్డులో కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం జోరు

ఆందోల్-జోగిపేట్ ఫిబ్రవరి 4(సందేశం టైమ్స్ సంగారెడ్డి జిల్లా ప్రతినిధి టీ సంగమేశ్వర్)సంగారెడ్డి జిల్లా అందోల్ జోగిపేట మున్సిపాలిటీ పరిధిలోని 15వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చిట్టి బాబు ఇంటింటి ప్రచారాన్ని ఉత్సాహంగా కొనసాగిస్తున్నారు. భారీ ఎత్తున కార్యకర్తలు, మహిళలు, యువ నాయకులతో కలిసి హస్తం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని వార్డు ప్రజలను ఆయన కోరారు.ఈ సందర్భంగా చిట్టి బాబు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ప్రజల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తోందని, మున్సిపాలిటీ అభివృద్ధికి స్పష్టమైన ప్రణాళికలతో ముందుకు వెళ్తామని తెలిపారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుంటూ ప్రతి ఇంటికి వెళ్లి ప్రచారం నిర్వహించడం విశేషంగా కనిపించింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వీరేశం, ఖలీద్, అత్తర్ జావిద్, అడ్డు రమేష్ అశోక్‌లతో పాటు పెద్ద సంఖ్యలో మహిళలు, యువ నాయకులు, పార్టీ కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు. వార్డు అంతటా కాంగ్రెస్ పార్టీకి అనుకూల వాతావరణం నెలకొన్నదని కార్యకర్తలు తెలిపారు.



## 9వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి తుపాకుల మీనా సునీల్ కుమార్ ఇంటింటి ప్రచారం

అందోల్ జోగిపేట్ ఫిబ్రవరి ( సందేశం టైమ్స్ సంగారెడ్డి జిల్లా ప్రతినిధి టీ సంగమేశ్వర్)9వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తుపాకుల మీనా సునీల్ కుమార్ విస్తృతంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ గతంలో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరిస్తూ, వార్డు పరిధిలోని సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. రైతన్న కుటుంబంలో జన్మించిన అభ్యర్థిగా ప్రజలకు అందుబాటులో ఉంటూ వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. వార్డుకు సంబంధించిన సమస్యలను మంత్రివర్యులు దామోదర్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తుపాకుల సునీల్ కుమార్, శేఖర్, సాయి కిరణ్, కన్నా అనిల్ రాజ్, బాలరాజు, వినోద, శారద, దుర్గమ్మ, కైరునిస, నజియా బేగం, సాయి, మహేష్ రాజు, కైసర్, అఫ్సర్, రామచంద్ర, సుధాకర్‌తో పాటు వార్డుకు చెందిన పలువురు ప్రజలు పాల్గొన్నారు.


## POLYCET– 2026 నోటిఫికేషన్ విడుదల

తెలంగాణ | హైదరాబాద్

సందేశం టైమ్స్, హైదరాబాద్, ఫిబ్రవరి 05, 2026:
తెలంగాణలో డిప్లొమా కోర్సుల్లో ప్రవేశాలకై నిర్వహించే POLYCET–2026 (పాలిటెక్నిక్ కామన్ ఎన్ట్రెన్స్ టెస్ట్) నోటిఫికేషన్ అధికారికంగా విడుదలైంది మరియు దరఖాస్తుల ప్రక్రియ ఈ నెల ప్రారంభమైంది. POLYCET–2026 పరీక్షకు వినియోగదారులు ఏప్రిల్ 20, 2026 వరకు ఆన్‌లైన్ ద్వారా అప్లై చేసుకోవచ్చు. ఈ పరీక్షకు అర్హత గలవారు 10వ తరగతి పాసైన లేదా చదువుతున్న విద్యార్థులు మరియు ప్రాధాన్యతను పొందే పోస్టుల వివరాలు ఇంకా అధికారిక వెబ్‌సైట్‌లో పొందవచ్చు. పరీక్షను 13–05–2026 కు షెడ్యూల్ చేశారు, పరీక్ష అనంతరం 12 రోజుల్లో ఫలితాలు విడుదల చేయదలచారు. దరఖాస్తు గడువు అనంతరం రూ.100 లేట్ ఫీజుతో ఏప్రిల్ 21, రూ.300 తాత్కాలిక ఫీజుతో ఏప్రిల్ 22 వరకు అప్లై చేసే అవకాశం కూడా ఉంటుంది. కేసు అధికారిక వెబ్‌సైట్ polycet.sbtet.telangana.gov.in ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు. POLYCET–2026 ద్వారా విద్యార్థులు పాలిటెక్నిక్ ఇంజినీరింగ్ మరియు ఇతర సాంకేతిక డిప్లొమా కోర్సుల్లో ప్రవేశాలు పొందగలరు

## నారాయణఖేడ్ మున్సిపాలిటీ: బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం, స్థానిక అభివృద్ధి వాగ్దానాలు

### ఎన్నికల ప్రోటోకాల్ కింద వాగ్దానాలతో ప్రజల ఆత్మవిశ్వాసం పెంచిన పార్టీ నేతలు





నారాయణఖేడ్, సందేశం టైమ్స్, ఫిబ్రవరి 5 – నారాయణఖేడ్ మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ ఇంటింటి ప్రచారాన్ని విస్తృతంగా నిర్వహించింది. మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి, మాజీ జడ్పీ చైర్మన్ మంజుశ్రీ జయపాల్ రెడ్డి నేతృత్వంలో 5, 6, 10, 12 వార్డుల్లోని నివాస ప్రాంతాలను సందర్శించి ప్రజలను కలిసారు. కార్యక్రమంలో ప్రతి వార్డులో బీఆర్ఎస్ అభ్యర్థులకు కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను విజ్ఞప్తి చేశారు. 5వ వార్డులో అభ్యర్థి శేఖర్, 6వ వార్డులో సతీష్ కుమార్, 10వ వార్డులో సనా సుల్తానా – సయ్యద్ ఆసిఫ్, 12వ వార్డులో పరశురాం అభ్యర్థులుగా ఉన్నారు. మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి, గతంలో పట్టణంలో గల్లీ గల్లీకి సీసీ రోడ్లు, ప్రతి ఇంటికి తాగునీటి కనెక్షన్లు ఏర్పాటు చేసి ప్రజలకు మౌలిక సదుపాయాలు అందించామని, భవిష్యత్తులో కూడా అభివృద్ధి పనులు కొనసాగిస్తామని పేర్కొన్నారు. ఈ ప్రచారం ఎన్నికల ప్రోటోకాల్‌ను కచ్చితంగా పాటిస్తూ నిర్వహించబడింది.



## రోడ్డుకు ఇరువైపులా ఉన్న ముండ్ల చెట్లను తొలగింపు

సంగారెడ్డి/ఫిబ్రవరి 04(సందేశం టైమ్స్ ఆందోల్ టౌన్ ప్రతినిధి: బి. రమేష్ బాబు) వట్ పల్లి మరియు మంచిర్యాల తండా సర్పంచులు మచ్కూరి రవీందర్, జ్యోతి మోహన్ ఆధ్వర్యంలో వట్ పల్లి నుండి వట్ పల్లి తండా వరకు రోడ్డు మార్గంలో రోడ్డుకి ఇరువైపులా ఉన్న ముళ్ళ చెట్లును తొలగించే కార్యక్రమం చేపట్టారు. మరియు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అహ్మద్ హుస్సేన్, వార్డు సభ్యులు శారద నర్సింహా గౌడ్, బగ్గి ఇస్మాయిల్ , రాజు యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వెంకట్ పాటిల్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు దిగంబర్ రావు NSUI అందోల్ నియోజకవర్గ అధ్యక్షుడు ఖాజా , మౌలన్, ఇంతియాజ్ , సేవ్యా నాయక్ మరియు తదితరులు పాల్గొన్నారు.



## 10వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి పట్లోళ్ల రేఖ ప్రవీణ్ ఇంటింటి ప్రచారం

ఆందోల్-జోగిపేట్ ఫిబ్రవరి 4( సందేశం టైమ్స్ సంగారెడ్డి జిల్లా ప్రతినిధి టీ సంగమేశ్వర్)సంగారెడ్డి జిల్లా ఆందోల్ జోగిపేట్ మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్లోళ్ల రేఖ ప్రవీణ్ ఇంటింటి ప్రచారాన్ని విస్తృతంగా నిర్వహించారు. భారీ ఎత్తున పార్టీ కార్యకర్తలు, మహిళలు, యువ నాయకులు, స్థానిక ప్రజలతో కలిసి ఆమె వార్డు అంతటా పర్యటిస్తూ ప్రజలను కలుసుకున్నారు.
ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ చేపట్టిన కార్యక్రమాలు, అభివృద్ధి అంశాలను ప్రజలకు వివరించడంతో పాటు, వార్డు పరిధిలోని సమస్యలను తెలుసుకున్నారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి మద్దతు ఇవ్వాలని, హస్తం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని వార్డు ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రచారానికి మద్దతు తెలిపారు.




## పటాన్చెరులో సీఎం కప్ క్రీడా పోటీలు ప్రారంభం

### చదువుతో పాటు క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వాలి : ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

పటాన్చెరు నియోజకవర్గంఫిబ్రవరి 4 (పటాన్చెరు మండల్ రిపోర్టర్ బి.డేవిడ్) : పల్లెల నుంచి ప్రపంచ స్థాయి క్రీడాకారులను తయారు చేయాలనే లక్ష్యంతో నిర్వహిస్తున్న సీఎం కప్ క్రీడా పోటీలను పటాన్చెరు మైత్రి గ్రౌండ్‌లో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి టోర్నమెంట్‌ను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చదువుతో పాటు క్రీడలను ఎంచుకుంటే మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. చదువు ఒక్కటే కాకుండా సంస్కారం, క్రమశిక్షణ క్రీడారంగంలో ఎంతో ముఖ్యమని తెలిపారు. విద్యార్థులు తమకు మక్కువ ఉన్న క్రీడలను ఎంచుకొని కష్టపడితే జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఎదిగే అవకాశాలు ఉంటాయని పేర్కొన్నారు. ఇందుకు ప్రభుత్వ పరంగా అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని ఆయన భరోసా ఇచ్చారు.అనంతరం ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి స్వయంగా వాలీబాల్ సర్వీస్ చేసి క్రీడలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీఐ వినాయక రెడ్డి, పటాన్చెరు ఎంఈఓ నాగేశ్వర్, అమీన్పూర్ ఎంఈఓ సుధాకర్, జిన్నారం ఎంఈఓ రాంబాబు, బీహెచ్ఈఎల్ విజయ్ కుమార్, డిప్యూటీ ఎమ్మార్వో సంతోష్ తదితర అధికారులు పాల్గొన్నారు.



## ఆందోల్- జోగిపేట్ 13వ వార్డు: బీఆర్ఎస్ అభ్యర్థి పట్లూరి శేఖర్ ఇంటింటి ప్రచారం

### భారీగా పాల్గొన్న కార్యకర్తలు, మహిళలు, యువ నాయకులు–ఎలక్షన్ ప్రోటోకాల్ కింద ప్రచారం

ఆందోల్-జోగిపేట్, ఫిబ్రవరి 5 – సంగారెడ్డి జిల్లా ఆందోల్-జోగిపేట్ మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డులో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పట్లూరి శేఖర్ ఇంటింటి ప్రచారాన్ని విజయవంతంగా నిర్వహించారు. వార్డు అంతటా massiveగా పర్యటించి కార్యకర్తలు, మహిళలు, యువ నాయకులు, స్థానిక ప్రజలతో కలిసారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, సామాజిక సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించగా, వార్డు సమస్యలను తెలిసుకోవడం కోసం స్థానికులతో ప్రత్యక్షంగా చర్చించారు. మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థికి మద్దతు ఇవ్వాలని, వార్డు ప్రజలకు మెజార్టీ గెలుపు సాధించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ బీఆర్ఎస్ నాయకులు ఆకుల శంకర్, డాకూరి అశోక్, సల్మాన్ ఖాన్ మరియు పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు, మహిళా నాయకులు పాల్గొన్నారు. మొత్తం ప్రచారం ఎలక్షన్ ప్రోటోకాల్‌ను కచ్చితంగా పాటిస్తూ నిర్వహించబడింది.

## వ్యయ పరిశీలకుల తనిఖీకి పూర్తి ఖర్చుల రికార్డులతో హాజరు కావాలి జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకులు రాకేష్




సంగారెడ్డి, ఫిబ్రవరి 04 ( సందేశం టైమ్స్ సంగారెడ్డి జిల్లా ప్రతినిధి టీ సంగమేశ్వర్).మున్సిపల్ ఎన్నికలలో పోటీ చేస్తున్న అభ్యర్థులు ఎన్నికల ప్రచార ఖర్చులకు సంబంధించిన ప్రతి రూపాయిని నిబంధనల మేరకు ఖచ్చితంగా నమోదు చేయాలని జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకులు రాకేష్ స్పష్టం చేశారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు అభ్యర్థులు లేదా వారి అధికారిక ప్రతినిధులు ఎన్నికల ఖర్చులపై నిర్వహించే పరిశీలనకు మూడుసార్లు తప్పనిసరిగా హాజరు కావాల్సి ఉంటుందని ఆయన తెలిపారు.మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో గుమ్మడిదల, గడ్డపోతారం, ఇంద్రేశం, ఇస్నాపూర్, సంగారెడ్డి, సదాశివపేట, కోహిర్, ఆందోల్, జహీరాబాద్, నారాయణఖేడ్ మరియు జిన్నారం మున్సిపాలిటీలకు సంబంధించిన అభ్యర్థుల ఎన్నికల ఖర్చుల రికార్డులను మొదటి విడత – ఫిబ్రవరి 5న, రెండవ విడత – ఫిబ్రవరి 7న, మూడవ విడత ఫిబ్రవరి 9న పరిశీలించడం జరుగుతుందని పేర్కొన్నారు.ఈ పరిశీలన ఆయా తేదీలలో సంబంధిత మున్సిపల్ కార్యాలయాలలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల మధ్య నిర్వహించ బడుతుందని తెలిపారు. అభ్యర్థులు లేదా వారి ప్రతినిధులు ఎన్నికల ఖాతా నిర్వహణ రిజిస్టర్లు, బిల్లులు, వోచర్లు, ఇతర సంబంధిత డాక్యుమెంట్లతో పరిశీలకుల ముందు ఆయా తేదీలలో తప్పనిసరిగా హాజరుకావాలని సూచించారు.మున్సిపల్ ఎన్నికలలో అభ్యర్థికి అనుమతించ బడిన గరిష్ట వ్యయ పరిమితి రూ.1,00,000( ఒక లక్ష ) మాత్రమేనని తెలిపారు. ఎన్నికల ప్రచారానికి సంబంధించిన ప్రతి ఖర్చును ఖచ్చితంగా తమ ఖర్చుల ఖాతాలో నమోదు చేయాలని స్పష్టం చేశారు.




# జోగిపేటలో మగ్దూం మొహియుద్దీన్ 118వ జయంతి వేడుకలు

## అమర కవికి ఘన నివాళులు అర్పించిన పాత్రికేయులు

జోగిపేట ఫిబ్రవరి4( సందేశం టైమ్స్ సంగారెడ్డి జిల్లా ప్రతినిధి టీ సంగమేశ్వర్) గొప్ప మహనీయుడు, ఉర్దూ కవి, కమ్యూనిస్టు యోధుడు, అందోల్ ముద్దుబిడ్డ మగ్దూం మొహియుద్దీన్ 118వ జన్మదినోత్సవాన్ని బుధవారం జోగిపేట పట్టణంలో ఘనంగా నిర్వహించారు. మగ్దూం మొహియుద్దీన్ ప్రెస్ అసోసియేషన్ - ఆందోల్ నియోజకవర్గం ఆధ్వర్యంలో జోగిపేట ప్రధాన కార్యాలయంలో ఈ కార్యక్రమం జరిగింది. సంఘ అధ్యక్షుడు మెట్టు రమేష్, గౌరవ అధ్యక్షులు చాపల సత్యం, కార్యదర్శులు, కమిటీ సభ్యుల సమక్షంలో వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా మగ్దూం మొహియుద్దీన్ చిత్రపటానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం యూనియన్ నాయకులు మాట్లాడుతూ, మగ్దూం పల్లెలో పుట్టి పల్లెలోనే పెరిగిన మహనీయుడని, అందుకే పల్లెజనం బాధలు, కష్టాలు ఆయన కవితల్లో ప్రతిబింబిస్తాయని పేర్కొన్నారు. నిరంకుశ రాజరిక వ్యవస్థను ప్రశ్నించిన యోధుడిగా మగ్దూం స్ఫూర్తి, ఆయన అడుగుజాడల్లో నడవాలని తెలిపారు.తెలంగాణ నేలలో వీరుల రక్తం, శౌర్యం నిండి ఉందని, పోరాటాలు మరియు కవిత్వం ద్వారా ప్రపంచానికి ప్రజల గొంతును వినిపించిన ప్రజాకవి మగ్దూం మొహియుద్దీన్ ఘనత అనన్యసాధ్యమని వారు కొనియాడారు. యూనియన్‌కు చెందిన వర్కింగ్ జర్నలిస్టులకు రావాల్సిన సంక్షేమ పథకాల కోసం నిరంతరం కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో జోగిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ మైనార్టీ యూత్ నాయకులు చోటు ఖాన్, పోసానిపేట సర్పంచ్ గోపాల్, పాత్రికేయ మిత్రులు పాల్గొన్నారు.




# క్యాన్సర్ మహమ్మారిని నిర్మూలిద్దాం

సందేశం టైమ్స్, సంగారెడ్డి, 05-02-2026: ప్రపంచ క్యాన్సర్ అవగాహన దినోత్సవాన్ని పురస్కరించుకొని సంగారెడ్డి తారా ప్రభుత్వ కళాశాలలో జువాలజీ, ఎన్ఎస్ఎస్ విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో క్యాన్సర్ వ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రవీణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రస్తుత జీవన విధానంలో వచ్చిన మార్పుల కారణంగా పలువురు ప్రమాదకరమైన క్యాన్సర్ వ్యాధి బారిన పడుతున్నారని, ఈ వ్యాధిని పూర్తిగా నిర్మూలించాల్సిన అవసరం ఉందన్నారు. క్యాన్సర్‌ను ప్రాథమిక దశలోనే గుర్తిస్తే తీవ్రతను తగ్గించవచ్చని, అందుకే ప్రతి ఒక్కరూ తరచుగా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. క్యాన్సర్‌కు వయస్సుతో సంబంధం లేదని, ఈ వ్యాధిని దేశం నుండి తరిమివేయాల్సిన బాధ్యత సమాజం మొత్తంపై ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జీవశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ రమేష్, అధ్యాపకులు డాక్టర్ అనిత, డాక్టర్ మిథున్ కుమార్ రాథోడ్, ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ జగదీశ్వర్, డాక్టర్ సదయ కుమార్, ఇతర అధ్యాపక బృందం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



# వికలాంగులకు శుభవార్త: ఉచిత ట్రైసైకిళ్లు, వీల్‌చైర్లు, ల్యాప్‌టాప్‌లు, 5G ఫోన్లకు దరఖాస్తులు

సందేశం టైమ్స్, హైదరాబాద్ (మలక్‌పేట్), 05-02-2026: తెలంగాణ రాష్ట్ర వికలాంగుల సంక్షేమ & సహకార శాఖ ఆధ్వర్యంలోని తెలంగాణ వికలాంగుల కో-ఆపరేటివ్ కార్పొరేషన్ ద్వారా రాష్ట్రంలోని వికలాంగులకు ఉచితంగా మొబైల్ బిజినెస్ బ్యాటరీ ట్రైసైకిళ్లు (ఎంపవర్ కార్ట్), బ్యాటరీ వీల్‌చైర్లు, హైబ్రిడ్ వీల్‌చైర్లు, లో ఎండ్ మరియు హై ఎండ్ ల్యాప్‌టాప్‌లు, ట్యాబ్‌లు, 5G స్మార్ట్ ఫోన్లు అందించేందుకు OBMMS పోర్టల్ ద్వారా ఆన్‌లైన్ దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య తెలిపారు. ఈ నెల 10వ తేదీని చివరి తేదిగా నిర్ణయించగా, గతంలో దరఖాస్తు చేసి అవకాశం రాని వారు కూడా మళ్లీ అప్లై చేసుకోవచ్చని పేర్కొన్నారు. మస్క్యులరీ డిస్ట్రోఫీ, స్పైనల్ కార్డ్ ఇంజరీ ఉన్నవారు లేదా 80 శాతం పైగా శారీరక వైకల్యం కలిగిన 12–55 ఏళ్ల వారికి బ్యాటరీ వీల్‌చైర్లు, 40 శాతం పైగా శారీరక వైకల్యం కలిగిన 18–55 ఏళ్ల వారికి మొబైల్ బిజినెస్ ట్రైసైకిళ్లు, ఇంటర్మీడియట్ మరియు ఆపై చదువులు కలిగిన వికలాంగులకు హైబ్రిడ్/అటాచ్మెంట్ వీల్‌చైర్లు, వినికిడి లేదా దృష్టి లోపం కలిగిన డిగ్రీ అర్హత గల వారికి లో ఎండ్ ల్యాప్‌టాప్‌లు, పీజీ మరియు సమాన అర్హతలు కలిగిన వికలాంగులకు హై ఎండ్ ల్యాప్‌టాప్‌లు, ఇంటర్మీడియట్ చదువుతున్న వినికిడి/దృష్టి లోపం ఉన్నవారికి ట్యాబ్‌లు, పదో తరగతి పూర్తిచేసి ఉద్యోగం కోసం ప్రయత్నిస్తున్న వినికిడి లేదా దృష్టి లోపం ఉన్న యువతకు 5G స్మార్ట్ ఫోన్లు అందించనున్నట్లు తెలిపారు. దరఖాస్తు ప్రక్రియలో సమస్యలు ఎదురైతే చైర్మన్ కార్యాలయం ఇన్‌చార్జి రజిని (99595 83502)ను ఉదయం 10 నుంచి సాయంత్రం 6 గంటల వరకు సంప్రదించవచ్చని వెల్లడించారు

# మరణించిన జర్నలిస్టుల కుటుంబాలకు అండగా తెలంగాణ ప్రభుత్వం: శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి






సందేశం టైమ్స్, హైదరాబాద్, 05-02-2026: మరణించిన జర్నలిస్టుల కుటుంబాలకు అండగా నిలబడి ఆర్థిక సహాయం అందజేస్తున్న తెలంగాణ మీడియా అకాడమీ జర్నలిస్టుల సంక్షేమ కార్యక్రమం అభినందనీయమని తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు.బుధవారం నాంపల్లిలోని తెలంగాణ మీడియా అకాడమీ ఆడిటోరియంలో మరణించిన జర్నలిస్టుల కుటుంబాలకు చెక్కుల పంపిణీ, అకాడమీ ప్రచురించిన చిరుపుస్తకాలు (మోనోగ్రాఫ్స్) ఆవిష్కరణ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు కె. కేశవరావుతో కలిసి ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో అక్షరమే ఆయుధంగా పని చేసే జర్నలిస్టులు అకాల మృతి చెందడం బాధాకరమని పేర్కొన్నారు. మరణించిన జర్నలిస్టుల కుటుంబాలకు జర్నలిస్టుల సంక్షేమ నిధి నుండి లక్ష రూపాయల ఆర్థిక సహాయం, ఐదు సంవత్సరాల పాటు పెన్షన్ సదుపాయం కల్పించడం వారి కుటుంబాలకు భరోసా కలిగిస్తుందని తెలిపారు. అలాగే అనేక సంవత్సరాలు పాత్రికేయ రంగానికి సేవలందించిన ప్రముఖ జర్నలిస్టుల జీవిత విశేషాలను మోనోగ్రాఫ్‌ల రూపంలో ప్రచురించడం రాబోయే తరాలకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందన్నారు. ప్రభుత్వ సలహాదారు కె. కేశవరావు మాట్లాడుతూ సమాజానికి అద్దం పట్టేది వార్త అయితే ఆ వార్త వెనుక ఉన్న నిజాన్ని వెలికితీసే జర్నలిస్టులు భవిష్యత్ తరాలకు దారి చూపేవారవుతారని అన్నారు. తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కే. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ చనిపోయిన 18 మంది జర్నలిస్టుల కుటుంబాలకు ఒక్కొక్కరికి లక్ష రూపాయల చొప్పున, ప్రమాదానికి గురైన ఒక జర్నలిస్టుకు 50 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించినట్లు తెలిపారు. అలాగే అబిద్ అలీఖాన్, డి. సీతారాం, బేతనబొట్ల నాగేశ్వరరావు, పొత్తూరి వెంకటేశ్వరరావు, ఎం.ఎస్. ఆచార్య, ఎ.బి.కె. ప్రసాద్, జి.ఎస్. వరదాచారి, సి. రాఘవాచారి, వి. హనుమంతరావు, ఆదిరాజు వెంకటేశ్వరరావులపై అకాడమీ ప్రచురించిన 10 మోనోగ్రాఫ్‌లను ఆవిష్కరించినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మీడియా అకాడమీ కార్యదర్శి నాగులపల్లి వెంకటేశ్వరరావు, సీనియర్ జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.



# ఫిలిం ఇండస్ట్రీకి కేంద్రంగా హైదరాబాద్: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

సందేశం టైమ్స్, హైదరాబాద్, 05-02-2026: తెలుగు సినీ పరిశ్రమకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, దేశవ్యాప్తంగా ఫిలిం ఇండస్ట్రీకి హైదరాబాదును కేంద్రంగా మార్చాలన్న దృఢ సంకల్పంతో ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. బుధవారం సెక్రటేరియట్‌లో గద్దర్ సినిమా అవార్డుల జ్యూరీ సభ్యుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, బాంబే, కలకత్తా, చెన్నైతో పోలిస్తే అన్ని భాషల సినీ పరిశ్రమలు విస్తరించేందుకు హైదరాబాద్‌లో అనుకూల వాతావరణం ఉందని, అన్ని భాషల సినీ రంగం ఇక్కడికి తరలి వస్తే రాష్ట్ర యువతకు, టెక్నీషియన్లు, రచయితలు, దర్శకులకు విస్తృత ఉపాధి అవకాశాలు కలుగుతాయని తెలిపారు. సినీ ప్రపంచ మార్కెట్‌కు హైదరాబాద్ కేంద్రంగా మారేలా ప్రభుత్వం బ్లూ ప్రింట్ రూపొందిస్తోందని చెప్పారు. గత ప్రభుత్వాలు సినిమా అవార్డుల విషయంలో నిర్లక్ష్యం చేస్తే, సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం సమాజంపై ప్రభావం చూపే సినీ రంగాన్ని గద్దర్ సినిమా అవార్డుల ద్వారా ప్రోత్సహిస్తోందని తెలిపారు. సమాజం కోసం కళల ద్వారా తన జీవితాన్ని త్యాగం చేసిన మహానుభావుడు గద్దర్ అని, తెలంగాణ కళలు, సంస్కృతిని ప్రపంచానికి చాటిన గొప్ప వ్యక్తిగా ఆయనను కొనియాడారు. ప్రతిభ, పారదర్శకతే ప్రమాణంగా అవార్డుల ఎంపిక జరుగుతుందని, జ్యూరీ సభ్యుల అనుభవాన్ని దృష్టిలో పెట్టుకొని ఎఫ్‌డీసీ ద్వారా ఎంపిక చేసినట్లు చెప్పారు. గద్దర్ అవార్డులకు ఎంపికయ్యే సినిమాల్లో కమర్షియల్ అంశంతో పాటు సామాజిక సందేశం ఉండాలని సూచించారు. ఈనెల 6 నుంచి అవార్డుల స్క్రీనింగ్ ప్రారంభమవుతుందని, 19న ఉగాది పండుగ రోజున గద్దర్ సినిమా అవార్డుల ప్రదాన కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా నిర్వహిస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజు, ఐ అండ్ పీఆర్ కమిషనర్ ప్రియాంక, ఎఫ్‌డీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కిషోర్ బాబు, సినీ ప్రముఖులు తనికెళ్ల భరణి, కేఎస్ రామారావు, రోజా రమణి, అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# పదవ తరగతి పరీక్షల్లో జిల్లావ్యాప్తంగా నూటికి నూరు శాతం ఫలితాలు సాధించాలి: జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

సందేశం టైమ్స్, సూర్యాపేట, 05-02-2026: త్వరలో జరగనున్న పదవ తరగతి వార్షిక పరీక్షల్లో జిల్లాలోని ప్రతి పాఠశాల నూటికి నూరు శాతం ఫలితాలు సాధించేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు. బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని వీసీ హాల్ నుంచి మండల విద్యాధికారులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్లు, టీజీఎంఎస్ ప్రిన్సిపాల్స్‌తో వెబెక్స్ ద్వారా నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ పదవ తరగతి ఫలితాలు, విద్యార్థులకు ఉదయం-సాయంత్రం అదనపు తరగతులు, SA-1 ఫలితాల సమీక్ష, పీఎంఎస్ఆర్ఐ నిధుల వినియోగం, భవిత సివిల్ వర్క్స్, ప్రీమెట్రిక్ స్కాలర్షిప్స్, FLS మాక్ టెస్టులు, పాఠశాలల్లో ఎల్పీజీ గ్యాస్ కనెక్షన్ల ఏర్పాటు వంటి అంశాలపై సమగ్రంగా సమీక్షించారు. ప్రతి విద్యార్థి అన్ని సబ్జెక్టుల్లో కనీసం 70 శాతం మార్కులు సాధించేలా ప్రణాళికలు రూపొందించాలని, SA-1లో తక్కువ ఫలితాలు వచ్చిన పాఠశాలలు, ఉపాధ్యాయులను సబ్జెక్టు వారీగా సమీక్షించి కారణాలు గుర్తించాలని, నిర్లక్ష్యం వహించిన ప్రధానోపాధ్యాయులపై చర్యలు ఉంటాయని హెచ్చరించారు. బోర్డు పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో ఉదయం-సాయంత్రం అదనపు తరగతులు తప్పనిసరిగా నిర్వహించి, చదువులో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక క్లాసులు చేపట్టాలని సూచించారు. పీఎంఎస్ఆర్ఐ పాఠశాలలకు వచ్చిన నిధులను 100 శాతం ఖర్చు చేయాలని, భవిత సివిల్ వర్క్స్‌కు సంబంధించిన పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలని, అర్హులైన ప్రతి విద్యార్థికి ప్రీమెట్రిక్ స్కాలర్షిప్ దరఖాస్తులు ఆన్‌లైన్ చేయాలని, అందుబాటులో ఉన్న నిధులతో ప్రతి పాఠశాలలో ఎల్పీజీ గ్యాస్ కనెక్షన్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖాధికారి అశోక్, ప్లానింగ్ కోఆర్డినేటర్ శ్రావణ్, కోఆర్డినేటర్లు పూలమ్మ, రాంబాబు తదితరులు పాల్గొన్నారు


# రాష్ట్ర ఎన్నికల కమిషనర్ల జాతీయ సదస్సు నిర్వహణకు భారత ఎన్నికల సంఘం సిద్ధం

తెలంగాణ | రాజకీయం

సందేశం టైమ్స్, న్యూఢిల్లీ, 05-02-2026: భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) ఫిబ్రవరి 24, 2026న న్యూఢిల్లీలోని భారత్ మండపంలో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ల (ఎస్ఈసీలు) జాతీయ సదస్సును నిర్వహించనున్నట్లు ప్రకటించింది. 25 సంవత్సరాల విరామం అనంతరం జరుగుతున్న ఈ సదస్సుకు దేశంలోని అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల రాష్ట్ర ఎన్నికల కమిషనర్లు హాజరుకానున్నారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ శ్రీ జ్ఞానేశ్ కుమార్ అధ్యక్షత వహించనున్న ఈ కార్యక్రమంలో ఎన్నికల కమిషనర్లు డా. సుఖ్‌బీర్ సింగ్ సాంధు, డా. వివేక్ జోషి పాల్గొని ప్రసంగించనున్నారు. రాష్ట్ర ఎన్నికల కమిషనర్లు తమ న్యాయ, సాంకేతిక నిపుణులతో పాటు పాల్గొనగా, 36 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల ప్రధాన ఎన్నికల అధికారులు కూడా హాజరవుతారు. ఎన్నికల ప్రక్రియలు, లాజిస్టిక్స్ అంశాల్లో ఈసీఐ–ఎస్ఈసీల మధ్య సమన్వయాన్ని బలోపేతం చేయడం ప్రధాన లక్ష్యంగా ఈ సదస్సు జరగనుండగా, ఓటర్ల అర్హతలకు సంబంధించిన చట్టాలు, ఈసీఐనెట్ డిజిటల్ ప్లాట్‌ఫామ్, ఈవీఎంల వినియోగం వంటి అంశాలపై చర్చలు జరగనున్నాయి. అలాగే రాజ్యాంగం ప్రకారం ఓటర్ల జాబితాల తయారీ, ఎన్నికల నిర్వహణలో భారత ఎన్నికల సంఘానికి ఉన్న అనుభవాన్ని రాష్ట్ర ఎన్నికల కమిషన్లకు నిపుణత రూపంలో అందించనుంది.

# కోదాడ మున్సిపాలిటీ 35వ వార్డు కౌన్సిలర్‌గా యెర్నేని కుసుమ వెంకటరత్నం బాబు ఏకగ్రీవ ఎన్నిక





సందేశం టైమ్స్, కోదాడ, 05-02-2026: కోదాడ మున్సిపాలిటీ 35వ వార్డు కౌన్సిలర్‌గా శ్రీమతి యెర్నేని కుసుమ వెంకటరత్నం బాబు గారు ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా వాయిలసింగవరం గ్రామ సర్పంచ్ నందిగామ శ్రీనివాసులు గారు ఆమె నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా యెర్నేని కుసుమ వెంకటరత్నం బాబు గారి నాయకత్వంలో, కోదాడ నియోజకవర్గ శాసనసభ్యురాలు శ్రీమతి నలమాద పద్మావతి రెడ్డి గారి నేతృత్వంలో కోదాడ మున్సిపాలిటీ అభివృద్ధి పథంలో మరింతగా ముందుకు సాగుతుందని వారు ఆకాంక్షించారు. అలాగే ఈ అభినందన కార్యక్రమానికి హాజరైన వాయిలసింగవరం గ్రామ సర్పంచ్ నందిగామ శ్రీనివాసులు గారిని యెర్నేని కుసుమ వెంకటరత్నం బాబు గారు కృతజ్ఞతలతో అభినందించారు. ఈ కార్యక్రమంలో కొల్లు సుబ్బారావు, గుండ్లపల్లి వెంకన్న, దాములూరి మురళి తదితరులు పాల్గొన్నారు.

# పురాతన రామాలయ భూముల పరిరక్షణకు కట్టుబడి ఉన్నాం: ఆశిష్ గౌడ్



సందేశం టైమ్స్, పటాన్చెరువు మండలం, 05-02-2026: పటాన్చెరువు పట్టణంలోని పురాతన రామాలయానికి చెందిన వసంత మండపం భూములపై కబ్జాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ అవకాశం ఇవ్వబోమని మాజీ ఎమ్మెల్యే నందీశ్వర్ గౌడ్ కుమారుడు ఆశిష్ గౌడ్ స్పష్టం చేశారు. సంయుక్త పార్టీల నాయకులకు మక్కుతో ఆయన మాట్లాడుతూ, పూర్వం శ్రీరామనవమి పర్వదినాన సీతారాముల కళ్యాణం ఈ వసంత మండపంలోనే నిర్వహించేవారని గుర్తుచేశారు. నాయకులు మరియు అధికారుల నిర్లక్ష్యం వల్ల ఎన్నో ఏళ్లుగా మరుగున పడిన ఈ పురాతన కట్టడం నేడు హిందువుల ఆరాధ్య దైవమైన శ్రీరాముడికి చెందిన ఆస్తి కబ్జాకు గురవుతుండటం దురదృష్టకరమని, ఒక మతానికి చెందిన వ్యక్తికి దానాదప్తం చేయడం రాజ్యాంగ విరుద్ధమని విమర్శించారు. ఇది నాయకుల దుర్వినియోగం, అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని పేర్కొంటూ, రామాలయ భూముల పరిరక్షణ కోసం హిందవ సమాజం ఏకమవ్వాలని ఆశిష్ గౌడ్ పిలుపునిచ్చారు.






# 13వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి డాకూరి శివశంకర్ ఇంటింటి ప్రచారం అభివృద్ధి పనులు, రాబోయే ప్రాజెక్టులపై ప్రజలకు వివరణ

ఆందోల్–జోగిపేట్ ఫిబ్రవరి 4(సందేశం టైమ్స్ సంగారెడ్డి జిల్లా ప్రతినిధి టీ సంగమేశ్వర్)సంగారెడ్డి జిల్లా ఆందోల్ జోగిపేట్ మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాకూరి శివశంకర్ ఇంటింటి ప్రచారాన్ని జోరుగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన వార్డు ప్రజలను కలుసుకుంటూ మున్సిపల్ ఎన్నికల్లో హస్తం గుర్తుకు మద్దతు ఇవ్వాలని కోరారు. ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల వివరాలను ప్రజలకు వివరించారు.డాకూరి శివశంకర్ మాట్లాడుతూ, గత 25 నెలల్లో అందోల్–జోగిపేట్ మున్సిపాలిటీకి సుమారు రూ.250 కోట్ల నిధులు మంజూరయ్యాయని తెలిపారు. అదేవిధంగా మున్సిపల్ పరిధిలో మరో రూ.320 కోట్ల విలువైన అభివృద్ధి పనుల కోసం మంత్రి దామోదర రాజనరసింహ ప్రభుత్వానికి పంపిన ప్రతిపాదనలకు త్వరలో గ్రీన్ సిగ్నల్ లభించే అవకాశముందని పేర్కొన్నారు. ఈ అభివృద్ధి పనులతో అందోల్–జోగిపేట్ మున్సిపాలిటీ రూపురేఖలు మారనున్నాయని అన్నారు.మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ తరఫున 20 వార్డుల కౌన్సిలర్ అభ్యర్థుల అధికారిక జాబితాను ఇప్పటికే ప్రకటించినట్లు తెలిపారు. ఈ మున్సిపాలిటీలో మొత్తం 20 వార్డులు ఉండగా సుమారు 16,550 మంది ఓటర్లు ఉన్నారని, రిజర్వేషన్ నిబంధనలకు అనుగుణంగా ప్రజలకు సమర్థవంతంగా సేవలందించే అభ్యర్థులను బరిలోకి దింపినట్లు వెల్లడించారు.మంత్రి దామోదర రాజనరసింహ కృషితో జోగిపేట్ నుంచి అజ్జమర్రి వరకు రహదారి అభివృద్ధి, సంగుపేట–అన్నసాగర్ నాలుగు లేన్ల రోడ్డు నిర్మాణం, కొత్త మున్సిపల్ కార్యాలయ భవనం, 150 పడకల ప్రభుత్వ ఆసుపత్రి, నర్సింగ్ కళాశాల, పార్కుల అభివృద్ధి, చెరువుల సుందరీకరణ, ఆర్‌డీఓ కార్యాలయ భవనం వంటి పలు కీలక అభివృద్ధి పనులు మంజూరై కొనసాగుతున్నాయని తెలిపారు. అలాగే విద్యా రంగం, పట్టణ మౌలిక వసతుల అభివృద్ధిలో భాగంగా సీసీ రోడ్లు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థలు పూర్తయ్యాయని వివరించారు.ఇకపై ఇందిరమ్మ ప్లాట్లు, ఇందిరమ్మ ఇళ్లు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ విస్తరణ, ఉపాధి కల్పన, వృద్ధాప్య పింఛన్లు, దివ్యాంగుల పింఛన్ల వంటి కార్యక్రమాలు అమలు కానున్నాయని తెలిపారు. ఈ అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాల ద్వారా పట్టణాన్ని అన్ని రంగాల్లో బలోపేతం చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని ప్రచారంలో పేర్కొన్నారు.



# ఏడుపాయల వనదుర్గ మాత మహా శివరాత్రి జాతరకు పకడ్బందీ ఏర్పాట్లు కలెక్టర్ ఆదేశం

మెదక్, ఫిబ్రవరి 4 (సందేశం టైమ్స్): ఏడుపాయల వనదుర్గ మాత క్షేత్రంలో జరగనున్న మహాశివరాత్రి జాతరకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదేశించారు. బుధవారం ఆలయ వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహిస్తూ, భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు తలెత్తకుండా అన్ని శాఖలు సమన్వయంగా పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నగేష్, ఎస్పి శ్రీనివాస్ రావ్ మరియు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# కోదాడ 22వ వార్డులో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి

సందేశం టైమ్స్, కోదాడ, ఫిబ్రవరి 05, 2026: మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో కోదాడ 22వ వార్డులో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ఈరోజు ప్రారంభించారు. గడపగడపకు ప్రచారం చేపట్టే విధంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తునం కృష్ణ, వాయిలసింగవరం గ్రామ సర్పంచ్ నందిగామ శ్రీనివాసులు, గద్దె రఘు, కొల్లు సుబ్బారావు, చుండూరు మురళి, దాములూరి మురళి, గద్దె వెంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.



# రాజకీయాల కోసం దేవుణ్ని వాడుకుంటున్నారు – వైయస్ జగన్ తీవ్ర విమర్శలు

సందేశం టైమ్స్, గుంటూరు, ఫిబ్రవరి 05, 2026: మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గుంటూరులో జరిగిన ఘటనలపై తీవ్రంగా స్పందిస్తూ అంబటి రాంబాబు, విడదల రజిని, భూమన కరుణాకర్ రెడ్డి, బొల్లా బ్రహ్మనాయుడు, జోగి రమేష్ చేసిన తప్పేమిటని ప్రశ్నించారు. దేవుడంటే భయం, భక్తి లేకుండా రాజకీయాల కోసం వెంకటేశ్వరస్వామిని వాడుకుంటున్నారని సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌లపై విమర్శలు గుప్పించారు. విషపూరిత విత్తనాలు నాటడం ఆపాలని, రేపు తమ కార్యకర్తలు స్పందిస్తే పరిణామాలు ఎలా ఉంటాయో ఆలోచించాలన్నారు. ఎన్నికల్లో 'సూపర్ సిక్స్' పేరిట ప్రజలను మోసం చేశారని, ఎమ్మెల్యేల సమక్షంలోనే బెల్టాప్‌లు, దాడులు జరుగుతున్నాయని ఆరోపించారు. పోలీసుల సమక్షంలోనే అంబటి రాంబాబుపై దాడి జరగడం హత్యాయత్నమేనని, బాధ్యులపై చర్యలు తీసుకోకపోవడం దురదృష్టకరమన్నారు. ఇచ్చిన హామీలు నెరవేర్చాలని, లేదంటే అన్నింటిపై విచారణ జరిపిస్తామని, దాడులు చేస్తే చూస్తూ ఊరుకోబోమని వైయస్ జగన్ హెచ్చరించారు.

పత్రిక పేరు : సందేశం టైమ్స్ (Sandesham Times) రిజిస్ట్రేషన్ నం. : TGTEL/25/A0348 , టైటిల్ కోడ్ : Sandhesham Times.ప్రచురణ స్థలం :3- 82 వాయిల సింగారం, అనంతగిరి మండలం,సూర్యాపేట జిల్లా, తెలంగాణ – 508206, ప్రచురణకర్త (Publisher): మద్దినేని నాగేశ్వర రావు, సంపాదకులు (Editor) : కాసే అమృత,మొబైల్ : 9052045435, ఈ–మెయిల్ : sandeshamtimes@gmail.com, వెబ్‌సైట్ : www.sandeshamtimes.com,ముద్రణ (Printed at) : సండే ప్రింటింగ్ ప్రెస్ (Sunday Printing Press)3-4297, సరస్వతి కాంప్లెక్స్, SVN కాలనీ, గుంటూరు,ఆంధ్రప్రదేశ్ – 522006.